

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్ / నారాయణపేట


## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం : జాయింట్ కలెక్టర్ అమరేందర్

**వెల్దండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కరించేందుకు విప్లవాత్మకమైన భూభారతి చట్టాన్ని రూపొందించారని నాగర్‌కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అమరేందర్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ అధ్యక్షతన భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ అమరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని ఎంతో మంది మేధావులు, అధికారులు భూభారతి చట్టాన్ని రూపకల్పన చేశారని వివరించారు. గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా సదా బైనమా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, భూ సమస్యలకు సంబంధించి తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం లభించని పక్షంలో ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సీసీఎల్‌లో ఆపిల్ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీను, ఎంపీఓ లక్ష్మణ్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, దిశా మెంబర్ మోతిలాల్ నాయక్, నాయకులు పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్‌తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అమరేందర్

## ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

- జీవో 21ను రద్దు చేయాలి
- ఒప్పంద అధ్యాపకులకు బిజెపి మద్దతు
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో ఒప్పంద అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా స్థానిక ఎంపీ డీకే అరుణ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా యూనివర్సిటీలో పనిచేసే ఒప్పంద్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, యూనివర్సిటీలో ప్రారంభం నుంచి పనిచేసిన ఒప్పంద అధ్యాపకులకు న్యాయం జరిగిన తర్వాతే మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్‌కి వెళ్లాలని, హక్కుల కోసం ఉద్యమించే అధ్యాపకులను అతి దారుణంగా హింసించి పోలీస్ స్టేషన్‌కు తరలించి హక్కులను కాలరాయడం తగదని, సెట్టు నెట్టు పిహెచ్డి అర్హత ఉన్న అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, భారతీయ జనతా పార్టీ ఒప్పంద అధ్యాపకుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, వీళ్ళ క్రమబద్ధీకరణ విషయంలో యూజీసీ నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే యూజీసీతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో డా. భూమయ్య, డా.శ్రీధర్ రెడ్డి, డా. వేణు, డా. ఈశ్వర్ కుమార్, డా. పర్వతాలు, డా. రవికుమార్, డా. సోమేశ్వర్, డా. చంద్రశేఖర్, డా. ప్రదీప్, డా. సిలాస్, డా. జ్ఞానేశ్వర్ ,డా. శివకుమార్ సింగ్, సత్యనారాయణ, కురుమూర్తి, డా. చంద్రశేఖర్ రెడ్డి, డా. సురేందర్ పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్య నివారణకు వనపర్తి పోలీసు చర్యలు

- వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను పెట్టుకుంటే చర్యలు తప్పవు
- 66 సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించిన సీఐ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన బుల్లెట్లు ఇతర వాహనాల సైలెన్సర్లను గత నెల రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 66 సైలెన్సర్లను తొలగించినట్లు వనపర్తి సీఐ, కృష్ణయ్య తెలిపారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి సీఐ క్రిష్ణ ట్రాఫిక్ ఎస్సైల ఆధ్వర్యంలో మాడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పు చేసి వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి రోడ్లపై అకస్మాత్తుగా ఇంత శబ్దాలు చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెల రోజులుగా –మిగతా4లో..



రోడ్డు రోలర్‌తో వాహనాల సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న పోలీసులు

## నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో టీజీఎండిసి ద్వారా నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్‌కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా శనివారం నాటి సమావేశంలో –మిగతా4లో..

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## ప్రతి భూ కమతానికి భూదార్ కార్డ్ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



కార్యకమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** భూమికి సంబంధించి న అన్ని సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరపాలక పరిధిలోని యుబి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరికీ అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. భూ భారతి చట్టంతో రికార్డుల్లో చిన్న చిన్న ఇబ్బందులు, పొరపాట్లు ఉన్నా, విస్తీర్ణంలో గాని, తమ పేరులో గాని, వారసత్వం విషయంలో గాని ఏవైనా ఇబ్బందులు ఉంటే తహసీల్దార్ ఆఫీస్‌కు పోయి సరి చేసుకోవచ్చు అని ఆయన సూచించారు. ధరణి వల్ల తప్పులు జరిగాయని, అందుకే మళ్ళీ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోరాదని 14 నెలలు శ్రమించి, రైతులకు మేలు చేసే విధంగా భూ భారతి చట్టం తెచ్చామని ఆయన స్పష్టం చేశారు. భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరికి బాధ్యత తీసుకొని గ్రామాల్లో వివరించాలని ఆయన చెప్పారు. సన్న వడ్లు పండించాలని రైతులకు నాడు కోరగా 60 మంది రైతులు పండించారని, అలా సన్న వడ్లు పండించిన వారికి బోనస్ కింద ప్రతి రైతుకు 20 వేల నుంచి రూ. 40 వేల అదనంగా వాళ్ళకు వాళ్ళ అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సారి 90% రైతులు సన్న వడ్లు పండిస్తున్నారని ఆయన చెప్పారు. రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గతంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన ఎవరికి రాలేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచన చేసి రైతుల నుంచి సేకరించిన సన్న వడ్లు మిల్లింగ్ చేసి ప్రతి పేద కుటుంబానికి కూడా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, గృహ జ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నామని, రైతులకు రుణ మాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశామని, 3500 ఇందిరమ్మ ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి మంజూరు చేయడం జరిగిందని కొందరు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రారంభించారని, కొందరు ముగ్గు పోశారని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని,భూ భారతి చట్టం రైతులకు మేలు చేస్తుందని అన్నారు. భూసమస్యలు పరిష్కరించే అధికా రం ప్రభుత్వం రెవెన్యూ అధికారులకే ఇచ్చిందని అన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు రెవెన్యూ అధికా రులు శాశ్వత పరిష్కారం కల్పిస్తారన్నారు. సంవత్సరం పాటు వివిధ రాష్ట్రాలలో భూ చట్టాలు అధ్యయనం చేసి మేధావులు, నిష్ణాతులతో చర్చించి అసెంబ్లీలో ఆమోదించి అందరి ఆమోదంతో భూ భారతి చట్టంను రూపొందించినట్లు తెలిపారు. మే నెలలో ఒక మండలం పైలెట్‌గా ఎంపిక చేసి దరఖాస్తులు తీసుకొని, జూన్‌లో ప్రతి గ్రామంలో తహసీల్దారు ఆద్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ధరణిలో పరిష్కారం కాని సమస్యలన్నీ భూభారతి ద్వారా పరిష్కారమవుతాయన్నారు. రైతులు కోరుకుంటే లైసెన్డ్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే పాస్ పుస్తకం లో సర్వే ల్యాండ్ మ్యాపులు వస్తాయన్నారు. భూభారతి చట్టం ద్వారా తహశీల్దార్ ద్వారా నే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, లేకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. తహశీల్దార్ దగ్గర న్యాయం జరుగ కుంటే అర్.డి. ఓ.కు,అర్.డి. ఓ దగ్గర న్యాయం జరుగకుంటే జిల్లా కలెక్టర్ కు,జిల్లా కలెక్టర్ దగ్గర పరిష్కారం కాకుంటే సి.సి.ఎల్. ఏ,ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. గత ధరణి చట్టంలో అధికారులకు అధికారాలు లేవని అన్నారు. భూ భారతి ద్వారా సాధా బైనమా ద్వారా కొనుగోలు చేసిన భూములు క్రమ బద్ధీ కరణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత వ్యవధిలో తహశీల్దార్ మ్యుటేషన్ చెయ్యక పోతే ఆటో మేటిక్‌గా జరిగిపోతుందని అన్నారు. సివిల్ లేదా రెవెన్యూ కోర్టు తీర్పు, లోక్ ఆదాలత్ అవార్డు, అసైన్మెంట్ పట్టా ,38 ఈ సర్టిఫికెట్, 13బి సర్టిఫికెట్, ఓ.అర్.సి., సీల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే అర్.డి. ఓ కు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డు లో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. ప్రతి భూ కమ తానికి భూదార్ కార్డ్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్లు మోహన్ రావు, శివేంద్ర ప్రతాప్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ నాయకులు బుద్దారం డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, తహసీల్దార్ ఘన్సీరాం తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం గట్టు మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓఆర్ మార్పులు చేర్పులు,వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓఆర్సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్ట్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గట్టు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, వాటిలో 90 శాతం సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు.గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు.అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూసమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గట్టు తహసీల్దార్ సలీముద్దీన్, ఎంపీడీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌చట్టం వల్ల పేద ముస్లింలకు లాభం కలుగుతుంది

**గద్వాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** వక్ఫ్ సవరణ చట్టంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుందని మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణ అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ హాజరై మాట్లాడుతూ ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ చట్టం సవరణ చేయడంజరిగిందన్నారు వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదన్నారు. ఈ వక్స్ బిల్లు క్రమబద్ధీకరించడంతో భవిష్యత్‌లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి,ఉపయోపడుతాయని, దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. కానీ ఈ ఆస్తుల వల్ల ఏ ఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదన్నారు. కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బందీ అయిపోయిందన్నారు. నిరుపేద ముస్లింలకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్‌తో కలిపి ధర్నాలు చేస్తున్నారన్నారు. వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతోందన్నారు. అమాయకులు నష్టపోతున్నారన్న విషయాలన్నీ కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు చేస్తున్నామన్నారు. 2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 80 లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలిందన్నారు. కశ్మీర్ పెహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలన్నారు. అందరు ఐక్యంగా ఐఖ్యంగా ఉండాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి , జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, అతా ఉర్ రహమాన్ తదితరులు ఉన్నారు.



పాల్గొన్న మైనారిటీలు



మైనారిటీ సదస్సులో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## 100 నేరాలు..!

- పాలమూరులోనే ఆరు నెలల్లో 13 దొంగతనాలు
- కార్లకు నెంబర్ ప్లేట్లు తొలగించి ప్రయాణాలు
- అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** అంతరాష్ట్ర దొంగల ముఠాను శనివారం ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు అధికారి డి.జానకి, మార్గదర్శనంలో, మహబూబ్ నగర్ రూరల్ పోలీసులు బస్ స్టేషన్ , రైల్వే స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివిటిపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఒక అనుమానాస్పద వ్యక్తి మహారాష్ట్రకు చెందిన అమోల్ రాందాస్ పవర్ అలియాస్ అమోల్ రాందాస్ షిండే పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే అమోల్ రాందాస్ పవర్ వద్ద నుంచి గోల్డ్ చైన్‌లు, గోల్డ్ బిస్కెట్‌లు, గోల్డ్ రింగ్స్ కలిపి సుమారు 25 తులాల 9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా, దొంగతనానికి ఉపయోగించిన కట్టర్, ఐరన్‌రాడ్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నేరస్తుడు విచారణలో గత ఆరు నెలల కాలంలో మహబూబ్ నగర్ పట్టణం పరిధిలో రాత్రి వేళ 13 ఇళ్లలో దొంగతనాలు చేసినట్లు –మిగతా4లో..

## ఉగ్రవాదం, మతోన్మాదులను దేశం నుండి తరిమికొట్టాలి

### టిఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటి




నిరసన తెలుపుతున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పెహల్గం టూరిస్ట్ ప్రాంతంలో అమాయకులైన టూరిస్టులపై ఉగ్రవాదులు దాడిచేసి 27 మంది టూరిస్టులను చంపివేయడం చాలా హేయమైన చర్య అని, ఈ ఉగ్రదాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఉగ్రదాడులను ఆపాలని, భద్రత కట్టుదిట్టం చేయాలని, మతోన్మాదాన్ని ప్రేరేపించే సంస్థలని –మిగతా4లో..

## రూ.2లక్షల50వేల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు**



బాధితుడికి ఎల్‌ఓసి చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** వనపర్తికి చెందిన బాధితురాలు హాజీరాబేగంకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో రూ. 2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసిని అందజేశారు. అనారోగ్యంతో బాధపడే తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత సరిపోవడం లేదని హాజీరా బేగం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి విన్నవించడంతో అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వం తరఫున వారికి రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసిని మంజూరు చేయించారు. తమ ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని మెనుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జానపద కలలను బతికించుకోవాలి



కళాకారులను నాయకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

**ఆత్మకూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతిరూపం గా ఉన్నటువంటి జానపద కళలను బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆరేపల్లి రేచింతల, సింగిల్ విండో సహకార సంఘం అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ తరతరాలుగా తెలంగాణలో కొనసాగుతున్న జానపద కళలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు భిన్నంగా నిలిచాయని అలాంటి వారసత్వ కలలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు గ్రామస్థాయిలో ఎక్కడైనా జానపద కళలు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనలు కొనసాగించిన వారికి చేయూతనందించేందుకు తాము ఎల్లవేళలా ముందుంటామని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రముఖులు భగవాన్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు నేతలను ఘనంగా సన్మానించారు. గ్రామంలో కొనసాగుతున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనకు విశేష స్పందన లభించడం తమకు సంతోషాన్నిచ్చిందని గ్రామ ప్రముఖులు పెద్దలు పేర్కొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు సన్మానం చేసిన ఎంపీ డీకే అరుణ



విద్యార్థులను సన్మానించిన ఎంపి డికె అరుణ

**గద్వాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని డికె బంగ్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సన్మానం చేశారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించచిన వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థికి గతంలో విశ్వభారతి స్కూల్లో చదివిన విద్యార్థి , విద్యార్థినిలకు ఇంటర్మిడియట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమర్యాంక్‌లు సాధించినందుకు మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె .అరుణ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ర్యాంక్ సాధించడంతో పాటు ఇంకా భవిష్యత్‌లో మంచిగా చదివి ఉన్నత పదవులు పొందాలని జోగులంబా గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా సీనియర్ నాయకులు రఘు గౌడ్, విశ్వభారతి తిరుమల్ రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మతకలహాలు సృష్టించే వ్యక్తిపై ఫిర్యాదు

**మహ్మదాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పహాల్గాం ఘటన పై సోషల్ మీడియాలో ఫెక్ న్యూస్ పెట్టిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని మహమ్మదాబాద్ వాసులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే ఆ వ్యక్తి తన వ్యక్తిగత వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చిన పోస్టులను నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా, హిందూ మతానికి వ్యతిరేకంగా, భారతదేశానికి వ్యతిరేకంగా భారతీయుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మండల గ్రూపులలో ఎడిటింగ్ చేసిన ఫేక్‌న్యూస్‌లు పెట్టి కులమతాల మధ్య చిచ్చు రేపుతుంటాడు. అదేవిధంగా శుక్రవారం రోజు పహల్గాంలో ఉగ్రవాదుల చేతుల్లో చనిపోయిన 28 మందిలో 15 మంది ముస్లింలే ఉన్నారని ఒకఫేక్ వీడియోని ఎడిటింగ్ చేసి మండల గ్రూపులలో పోస్ట్ చేయడం వల్ల ఒక్కసారిగా మతకలహాలు సృష్టించే వాతావరణంగా మారిపోయింది. ఈ ఒక్కటే కాకుండా అతడు ప్రతిసారి ఇలాంటి వీడియోలు పోస్ట్ చేస్తూ సమస్యలు సృష్టించాలని చూస్తుంటాడు. కావున సదరు వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మహమ్మదాబాద్ వాసులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ యాదయ్య



లబ్ధిదారుల ఇంటిదగ్గర డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేస్తున్న అడిషనల్ కలెక్టర్

**పెబ్బేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల జాబితా కోసం శనివారం రోజు లబ్ధిదారుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేశారు. అప్లికేషన్‌కు, లబ్ధిదారుల దగ్గరున్న డాక్యుమెంట్లు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ యాదయ్య సర్వేను ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ లబ్ధిదారులు తప్పనిసరిగా 600 స్క్వేర్ యార్డ్స్ స్థలంలో కట్టుకున్న వారికి బిల్లు సాంక్షన్ అవుతాయని లబ్ధిదారులు నచ్చినట్లు కట్టుకుంటే ఎట్టి పరిస్థితుల్లో బిల్లు రద్దు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మేనేజర్ గణేష్‌బాబు, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ క్యాంప్ నిర్వహణకు సమన్వయ సమావేశం

**గద్వాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో మే ఒకటి నుంచి 31 వరకు జిల్లాలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా క్రీడల శాఖాధికారి పి. జితేందర్ తెలిపారు. ఈనెల 28 న ఉదయం11.30 గం.లకు ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న క్యాంపు నిర్వాహకులకు ఇండోర్ స్టేడియం గ్రౌండ్ నందు ప్రత్యేక సమావేశం ఉన్నదని ఈ సమావేశానికి అందరు రావాలని కోరారు. క్యాంపు నిర్వాహకులు సమావేశానికి హాజరు కావాలన్నారు. శిక్షణ శిబిరంలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చించడం సమయం పాలన, విధి విధానాలు వివరించడం జరుగుతుందన్నారు.

## ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కంబలపురం గ్రామంలోని యువకులు,గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్‌లో జరిగినటువంటి భారతీయులపై ఉగ్రవాదుల దాడులపై నిరసనగా కంబాలపురం గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అమాయకులైన యాత్రికులను కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని పేర్కొనడం జరిగింది. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఈ ర్యాలీలో భాగంగా కంబలాపురం గ్రామ ప్రజలు, యువకులు,పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సమయం దొరికినప్పుడల్లా వాకింగ్, రన్నింగ్, యోగ చేయాలి

- యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వారిచే వనపర్తి జిల్లా న్యాయవాదులకు మెగా ఉచిత వైద్య శిబిరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునిత
- 40 సంవత్సరాల పైబడిన వారు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- ఆరోగ్యంగా ఉంటేనే న్యాయ సేవలు సమర్థవంతంగా నిర్వహించవచ్చు



ఉచిత మెగా న్యాయవాదుల వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న న్యాయమూర్తి ఎంఆర్ సునీత

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** శనివారం రోజు జిల్లా కోర్టు సముదాయంలో యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ హైదరాబాద్ వారి సౌజన్యంతో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉంటుందని జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతిఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. ఆర్థోపెడిక్, గైనిక్, కార్డియాలాజిలో అనుభవజ్ఞులైన డాక్టర్లచే న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్డియాలాజిస్ట్, గైనకాలజిస్ట్, ఆర్థోపెటిక్, బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన యశోద ఆసుపత్రి యాజమాన్యానికి, డాక్టర్లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

న్యాయమూర్తులు,అధికారులు,న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్, కోర్టు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 340 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కోర్టు సిబ్బంది ఆరోగ్యం సంక్షేమం పట్ల ప్రధాన న్యాయమూర్తి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కళార్చన, డిఎల్ఎస్ఏ సెక్రెటరీ రజిని మేడం, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ రవికుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరి నిర్మూలించాలి

**మానవ అక్రమ రవాణ నియంత్రించాలి.. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపి రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణ వెట్టిచాకిరి నిర్మూలనకు అన్ని శాఖలు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార ఆదేశాల ననుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి నిర్మూలన పై నిర్వహించిన అవగాహన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీడి.జానకి,జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి డి. ఇందిర లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి రహిత జిల్లాగా రూపొందించాలని అన్నారు. మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి నేరం అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని తెలిపారు. చిన్న పిల్లలు, మహిళల మానవ అక్రమ రవాణా గుర్తించేందుకు,ఇటువంటి సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్య వచ్చినట్లయితే ఏ విధంగా చట్ట పరంగా చర్యలు తీసుకోవాల్సిన విషయాలపై శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న చట్టాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా విషయంలో ముంబై, ఢిల్లీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మహబూబ్ జిల్లాలో ఇటువంటి సంఘటనలు చాలా తక్కువగా ఉన్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ వారికి అన్ని శాఖల సహకారం అందించాలని ఆయన కోరారు. చైల్డ్ లేబర్ మరియు మానవ అక్రమ రవాణా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ చిన్నపిల్లలు, మహిళలను మానవ అక్రమ రవాణా చేయకుండా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.మానవులను ఒక ఆట వస్తువుగా లైంగిక హింసకు గురి చేయడం,పని మనుషులుగా పని చేయడం కోసం తదితర కారణాల వలన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు దేశాలకు రవాణా చేయడం జరుగుతుందని అన్నారు. ఒరిస్సా,ఝార్ఖండ్ రాష్ట్రాల నుండి కార్మికులు వలసలుగా వచ్చి పని చేస్తున్నారని, వీరికి సరైన విద్య,వైద్య సదుపాయాలు కల్పించక మానవ హక్కులు కాలరాస్తున్నట్లు తెలిపారు.మాన వ అక్రమ రవాణా,బాల కార్మికుల వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రభుత్వం చట్టాలు రూపొందించినట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మికుల వెట్టి చాకిరి నుండి సంరక్షించిన వారిని జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం,సుప్రీం కోర్టు ఆదేశాల ననుసరించి పర్యవేక్షణకు వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైల్డ్ ప్రొటెక్షన్, పోలీసు, కార్మిక శాఖ వైద్య ఆరోగ్య శాఖలు విద్య, శాఖలు వారికి వారి బాధ్యతలు నిర్వర్తించి వారికి కావాల్సిన సహాయం అందించాలని అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలని. చిన్న పిల్లలు పని చేస్తున్నవారిని గుర్తించాలని. ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి పని చేయడానికి వచ్చిన మహిళలకు, పిల్లలకు భద్రతకు రాజ్యాంగ పరంగా కల్పించిన హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా 15 నుండి 20 సంవత్సరాల టీనేజ్ పిల్లలకు సమాజంలో రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ముఖ్యంగా టీనేజ్ అమ్మాయిలు ఎక్కువ శాతం జరుగుతుందని, చిన్నపిల్లలు ఎక్కడ తప్పిపోతే బస్ స్టేషన్ లేదా రైల్వే స్టేషన్ లో వాళ్ళ ఎక్కడో ఒకచోట ట్రేస్ అవుతున్నారని, కాని టీనేజ్ పిల్లలు కనిపించకపోతే ట్రేస్ చేయడం చాలా కష్టం అని, వారు ఎక్కడ ఉన్నారో, ఏమి అయ్యారో తెలుసుకోవడం కొన్ని సందర్భాల్లో ట్రేస్ చేయడం సులభం కాదని. తక్కువ వయస్సు అమ్మాయిలను ఎక్కువ వయసు ఉన్న వారికి ఇచ్చి పెళ్లి చేస్తుంటారని, వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి పౌరుని పై ఉందని అన్నారు చిన్నపిల్లలు తప్పిపోయినప్పుడు కొందరు వారిని చెడు మార్గాన్ని ఎంచుకుని తీవ్రవాద సంస్థలలో చేర్పించడం వంటివి కొన్ని చోట్లా జరుగుతుంటాయని, మహిళలు, అమ్మాయిలు ఎక్కడైనా కనిపిస్తే సున్నితంగా వ్యవహరించాలని, రాష్ట్రాల నుండి ఇక్కడికి పని చేసేందుకు వచ్చే లేబర్ ను వెట్టి చాకిరి చేయించుకోవడం, వారిని సరిగా చూసుకోకపోవడం వంటి వాటిని గుర్తించాలని. అన్ని శాఖల సమన్వయంతో పని చేసినప్పుడు సమస్యలను ఎదుర్కోగలమని, అనుకున్నది సాధించగలమని అన్నారు. అందరికీ అవగాహన అవసరం అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులకు తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎన్.చంద్రశేఖర్ గౌడ్, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఎన్జీవో) జోబి ఏసుదాస్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లంకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసుకు వ్యతిరేకిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



కలెక్టరేట్ ఏఓ కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**గద్వాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశలో మల్లంకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును వ్యతిరేకిస్తూ బీజేపీ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్ర రెడ్డి కలెక్టర్ కార్యాలయ ఏఓ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరెడ్డి మాట్లాడుతూ... మల్లంకుంట రిజర్వాయర్ ప్రాజెక్ట్ తూమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశ కింద అన్ని పరిపాలనా ప్రక్రియలతో పాటు జాగ్రత్తగా పరిశీలన తర్వాత ఆమోదించబడిందనీ, రూ. 783 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా ఆమోదం పొందినదని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ (జి.ఓ. నెం.3084/ప్రాజెక్ట్స్/ఎ72/2023, తేది: 26.04.2023) సుమారు 50,000 ఎకరాల వ్యవసాయ భూమికి నీటిని అందించగలదనీ, వేలాది మంది రైతులకు లాభదాయకంగా ఉండి, ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో, ఒక్క పార్లమెంట్ సభ్యుడు డా. మల్లు రవి ప్రాతినిధ్యంపై మీరు ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలనే సిఫారసును జారీ చేయడం (మీ లేఖ నెం. బి/652/2023, తేది: 10.04.2025) ఆశ్చర్యకరంగా, నిరాశ కలిగించే విధంగా ఉందన్నారు. అన్ని స్థాయిల్లో పరిగణనకు వచ్చిన ప్రాజెక్టును ప్రజా చర్చ లేకుండా, సంబంధిత అధికారుల ఆమోదం లేకుండానే రద్దు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సుమారు 250 కుటుంబాలు ప్రభావితమవుతాయనేది వాస్తవమే అయినప్పటికీ, వేలాది మంది రైతులకు లాభం చేకూరే ప్రాజెక్టును కొద్దిమంది కోసం నిలిపివేయడం సామాజిక న్యాయం సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ రద్దుతో వేలాది మంది వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి లభ్యత నష్టమవుతుంది, తద్వారా వ్యవసాయ సంక్షోభం కలుగుతుందన్నారు. ప్రజా మౌలిక సదుపాయాలు శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరంగా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయాలనీ, రాజకీయ ఒత్తిడులపై ఆధారపడి తగిన ప్రాజెక్టులు నిలిపివేయడం తగదని వారు అన్నారు.. నిర్దిష్టంగా బాధితుల పునరావాసానికి చర్యలు తీసుకోవాలీ కాని ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేయడం సమంజసం కాదన్నారు. మల్లంకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును తక్షణమే వెనక్కి తీసుకోవాలను ఆయన డిమాండ్ చేశారు ప్రాజెక్టును ప్రారంభించడాన్ని , విజయవంతంగా పూర్తిచేయడాన్ని అడ్డుకునే ఎలాంటి చర్యలు తీసుకోకూడదనీ, నిజంగా ప్రభావితమైన కుటుంబాలకు పునరావాసం , నష్టపరిహారం కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బలిగేరా శివారెడ్డి, దేవదాస్, మండల అధ్యక్షుడు గోపాల్ క్రిష్ణ, సంజీవ రెడ్డి ,రాజశేఖర్ శర్మ,శశి, మురళి, జగదీష్, నరసింహ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్

**పెబ్బేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో శనివారం రోజు మండల కాంగ్రెస్ నాయకులు శాఖాపూర్, కంచిరావుపల్లి, సూగురు గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, సేద తీరెందుకు నీడ సౌకర్యం,గన్ని బ్యాగుల సౌకర్యం ఉండేలా చూడాలని తేమ నిర్ధారణ విషయంలో అన్నదాతలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన అన్నదాతలకు అందుకు సంబంధించిన డబ్బులను వారి ఖాతాల్లో వెంటనే జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోళ్ల విషయంలో రైతులు ఆవేదన చెందరాదని చివరి గింజ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యాన్ని కొంటామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మార్కెట్ డైరెక్టర్లు రాములు,నరసింహా నాయుడు,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకటరాములు, మండల యూత్ అధ్యక్షుడు రాజేష్,మాల కురుమూర్తి, యుగంధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, శాఖపురం గోవింద నాయుడు,తిరుపతయ్య, లక్ష్మణ్, శ్రావణ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న యెన్నం భూపతిరెడ్డి

**వెల్దండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్‌లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం వివిధ కారణాల చేత అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన మండలంలోని పలువు రికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో బాధితులకు త్వరితగతిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో అలీ, రాజుయా దవ్, నారాయణనాయక్, శ్రీనివాస్‌యాదవ్, పడకంటి వెంకటేష్ తో పాటు తదితరులున్నారు.

## పహల్గాం అమరులకు నివాళులు



పహాల్గాం అమరులకు నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించిన అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఉగ్రదాడికి బలైన పహల్గాం అమరవీరులకు అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వివేకానంద చౌరస్తా వరకు, అక్కడినుండి పాత బస్టాండ్, రాజీవ్ చౌక్, చత్రపతి శివాజీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. పాలిటెక్నిక్ కళాశాల ముందు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# 100 నేరాలు..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అంగీకరించాడు. ఇతడు తన మిత్రులు సచిన్, ఆకాష్ బట్, ఆకాశ్ తదితరులతో కలిసి మహబూబ్‌నగర్ రూరల్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లు తెలిపాడు. అమోల్ గత 25 సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలో రైల్వే దకాయితీలు, రాబరీలు, ఇంటి దొంగతనాల వంటి నేరాలలో పాలుపంచుకొని పలుమార్లు అరెస్టయి జైలు శిక్ష అనుభవించాడు. ఇతని మీద సుమారు 50 నుంచి 100 నేరాలు వివిధ రాష్ట్రాలలో నమోదైనట్లు గుర్తించబడినది. ప్రస్తుతం అతనిపై కొన్ని వారంట్లు కూడా ఉన్నట్లు సమాచారం. జైలు నుండి విడుదలైన తర్వాత ఇతడు మహీంద్రా, ఐ20 కార్లను కొనుగోలు చేసి, వాటి నంబర్లు తొలగించి, మొబైళ్లను స్విచ్ ఆఫ్ చేసి గుంపుగా కలిసి ఇతర రాష్ట్రాలలో కూడా దొంగతనాలు చేస్తూ పోలీసులకు ఎస్కేప్ అవుతున్నట్లు విచారణలో వెల్లడించారు. శనివారం అతడు మహబూబ్ నగర్, జడ్చర్ల ప్రాంతాలలో దొంగతనపు బంగారం అమ్మడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసుల చురుకైన చర్యతో పట్టుబడ్డాడు. మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునే చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జిల్లా పోలీసులు ప్రజలకు హెచ్చరిక ఇస్తూ, అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చలనం గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ నాగరాజు, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, నవాబ్‌పేట ఎస్సై విక్రమ్, రూరల్ ఎస్సై 2 చంద్ర మోహన్, పిసి లింబ్యా నాయక్, రఘు, మహేందర్, శ్రీనివాస్, వెంకటేష్, బాలచంద్రుడు, రఘు, గోపాల్, టెక్నికల్ టీం రియాజ్ అహ్మద్, ప్రవీణ్, రవి, శ్రీనివాసులు, నిరంజన్ వీరందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

## శబ్ద కాలుష్య నివారణకు వనపర్తి పోలీసు చర్యలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

జిల్లా కేంద్రంలో 66 మోడీ ఫైడ్ సైలెన్సర్లను తొలగించి ఒక్కొక్క వాహనదారునికి వెయ్యి రూపాయలు జరిమాన విధించామని తెలిపారు. ఇప్పటివరకు తొలగించిన 66 మోడీ ఫైడ్ సైలెన్సర్ల ఎన్నిసార్లను పాలిటెక్నిక్ కళాశాల ముందు రోడ్డు రోలర్ (ఇంజన్ గుండు)తో తొక్కించడం జరిగింది. శబ్ద కాలుష్యంతో ఇరుగు పొరుగు వాహనాలకు, శబ్దంతో పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఉద్దేశంతో ప్రత్యేక నియంత్రణా కార్యక్రమం నిర్వహించి పట్టణంలో అన్ని తొలిగించనున్నట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ బలోపేతం అవుతుంది రహదారుల భద్రత పెరుగుతుంది ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం నుండి తరిమికొట్టాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వ్యక్తులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం టీఎస్ యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో న్యూటౌన్ నుండి ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్,రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాల్సిన అవసరం ఉన్నదని, అదే సందర్భంలో మతోన్మాద శక్తులు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన కర్తవ్యం ఉన్నదని దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా భావించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని కోరారు. గతంలో 370 ఆర్టికల్ రద్దు, పెద్దనోట్ల రద్దు సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఉగ్రవాద చర్యలు పూర్తిగా ఆగిపోతాయని, వారికి హవాలా మనీ రాకుండా అవుతుందని, కాశ్మీర్ ప్రజలు ప్రశాంతంగా ఉంటారని చెప్పారు. కానీ టూరిస్ట్ ప్రాంతమైన పెహల్గాంలో సరైన భద్రతా బలగాల మోహరింపు లేకపోవడం, ముందస్తు హెచ్చరికలు వచ్చినా తగు చర్యలు సుకోకపోవడం, ఉగ్రవాదుల చర్యలకు అనుకూలించినట్టు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్,ఎన్.వెంకటేష్‌లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్.నర్సింలు, జిల్లా కోశాధికారి వి.భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, వేణుగోపాల్,అజయ్, హేమంత్ కుమార్, వెంకటయ్య, సుదర్శన్,జయంతి, ఖాదరయ్య, అర్చన, శ్రీనివాసులు, శ్రీను, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్, జిల్లా కమిటి సభ్యులు శంకర్, వర్మ, కనకమ్మ, రమేష్, అక్తర్ హుస్సేన్, జావేద్, అయూబ్, రేవతి, చంద్రయ్య, రాములు, వెంకయ్య, రమేష్ వివిధ మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్
## యన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూపతి రెడ్డి యువసేన, ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘాలు, వివిధ కుల సంఘాలు, అభిమాన సంఘం జర్నలిస్టుల ఆధ్వర్యంలో యెన్నం భూపతిరెడ్డిని పూలమాలలు వేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి, భూపతిరెడ్డి యువసేన అధ్యక్షులు వై.శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, ఎండి రషీద్, క్యాసారపు వెంకటయ్య, మల్లయ్య, రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు జంగయ్య, అలీ, నారాయణ, నాగేష్ గౌడ్, చంద్రశేఖర్, కిష్టాల్, పూరి శివకుమార్, కృష్ణ, శ్రీనివాసులు, తిరుపతయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## రజతోత్సవ వేడుకలకు వేలాదిగా తరలుదాం

**వరంగల్ సభ అదరాలే.. వార్డుల్లో గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు కనీ విని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. బిఆర్ఎస్ సంబరాలు భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మ పేట, రాఘవేంద్ర కాలనీ, జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జెండాను మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. వరంగల్‌లో ఆదివారం జరగనున్న సభ అంగరంగ వైభవంగా జరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పెట్టిన పథకాలను అమలు చేయలేకపోతుందని విమర్శించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యతిరేకత వచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏం కోల్పోయారో తెలుసుకున్నారని, స్వచ్ఛందంగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు వరంగల్ వచ్చేందుకు ఆతృత కనబరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల పరిశీలన

**జడ్చర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఈరో జు జడ్చర్ల 3వ వార్డులో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఇందిర మ్మ కమిటీ సభ్యులు అర్హులు ఎవరో పరిశీలించడం జరిగినది. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి తప్పకుండ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని 3వ వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమములో హౌసింగ్ ఏఈ నరసింహారెడ్డి, హౌసింగ్ ఆఫీసర్ ఆంజనేయులు,వార్డుఆఫీసర్ కృష్ణయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యు లు, అనంత కిషన్, మణెమ్మ, కాంగ్రెస్ నాయకులు తయూబ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టెర్రలిస్టుల దాడులు హేయమైన చర్య

**అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ**

**భూత్పూర్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహెల్గాంలో భారతీయులపై పాకిస్థాన్ టెర్రలిస్టుల విచక్షణరహిత కాల్పులు,దాడులు అత్యంత హేయమైన చర్యగా పేర్కొంటూ శనివారం రాత్రి భూత్పూర్ చౌరస్తాలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మహాసభ నేతలు,సభ్యులు కొవ్వొత్తులతో ర్యాలీ,ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నర్సింహాయాదవ్:,ప్రధాన కార్యదర్శి సాయిలు యాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణయాదవ్,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్,కార్యదర్శి అంజయ్య యాదవ్,మండల అధ్యక్షుడు బక్క కృష్ణయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి కోట్ల కిష్టయ్య యాదవ్,రామాంజనేయ యాదవ్,శివకుమార్ యాదవ్,మహేష్‌యాదవ్,తిరుపతయ్య యాదవ్,యాదయ్య యాదవ్,బత్తుల వెంకటేష్ యాదవ్,పెంటన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న యాదవ మహాసభ నాయకులు,సభ్యులు

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**- భూసమస్యల పరిష్కారానికి మంచి రోజులు వచ్చాయి - నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం**

**కల్వకుర్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు విప్లవాత్మకమైన "భూ భారతి చట్టం"ను రూపొందించిందని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తహసీల్దార్ ఇబ్రహీం అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఎంతో మంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాధాబైనామా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రక్రియ ద్వారా తమ సాధాబైనామాలను



మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం

క్రమబద్ధీకరించుకోవచ్చునని సూచించారు. అంతేకాకుండా, వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. భూ సమస్యకు సంబంధించి తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం లభించని పక్షంలో, బాధిత పక్షం ఆర్.డి.ఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి), జిల్లా కలెక్టర్, లేదా సి.సి.ఎల్.ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లకు వరుసగా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలియజేశారు. ఈ అప్పీల్ ప్రక్రియ కూడా నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయబడుతుందని అదనపు కలెక్టర్ వివరించారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం కోసం ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి భూమి రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఆ భూమి యొక్క సర్వే నిర్వహించి, మ్యాప్ తయారు చేయబడుతుంది. ఈ మ్యాప్‌ను కూడా భూమి యజమానికి అందించే పాస్ పుస్తకంలో పొందుపరుస్తారు. దీనివల్ల భవిష్యత్తులో భూ సరిహద్దులు మరియు యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు తలెత్తే అవకాశం ఉండదని తెలియజేశారు. భూ భారతి చట్టం ప్రజలందరికీ మేలు చేకూర్చే ఒక గొప్ప చట్టమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శీను నాయక్, ఎంపీడీఓ వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, షానవాజ్ ఖాన్, మార్కెట్ డైరెక్టర్లు భీమ్లానాయక్, కొండల్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే 4న నీట్ పరీక్ష

**పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**హాజరు కానున్న 4454 మంది అభ్యర్థులు**

**సమీక్షలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) ద్వారా మే 4 న నిర్వహించనున్న నీట్ పరీక్షకు పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నీట్ పరీక్షా నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలో ఎస్.పి.డి.జానకి,నోడల్ అధికారి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ సురేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి తరఫున కె. జి.బి.వి అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్‌లు, ఎన్. ఐ.సి అధికారి మూర్తి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మే 4న 13 పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, దివ్యాంగులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎం.వి.ఎస్. గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజ్ అండ్ అండ్ సైన్స్ బ్లాక్, డాక్టర్ బి.ఆర్.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, గవర్నమెంట్ మోడల్ బేసిక్ హై స్కూల్, ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ. రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల)గా, టి.జి.ఎస్.డబ్ల్యూ. రెసిడెన్షియల్ స్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజ్‌లలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షకు 4454 మంది అభ్యర్థులు హాజరుకానునట్లు జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్దకు ఉదయం 11.30 గంటల నుండి అనుమతిస్తారని తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్, ఫోటో గుర్తింపును క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ తో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక కార్డ్ సైజు ఫోటో తీసుకు రావాలని అన్నారు. అభ్యర్థులను పురుష మరియు మహిళలను విడిగా తనిఖీ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిర్వర్తించాల్సిన విధుల సంబంధించి నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. పరీక్షా ఓ.ఎం.ఆర్. షీట్ విధానంలో ఉంటుందని, సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్ష గదుల లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రం లో అభ్యర్థులకు త్రాగు నీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు జారీ చేశారు శాంతి, భద్రతలు నిర్వహణ కు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ ను ఆదేశించారు. పరీక్ష రోజు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీ.ఎస్.సి.పి.డి.ఎస్.ఎల్ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, మందులు, అంబులెన్స్, ఓ.అర్.ఎస్.పాకెట్‌లు ,ఆశా, ఏ.ఎన్.ఎం.లను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వీల్ చైర్ లు ఉంచాలని సూచించారు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రం కు చేరుకునేలా బస్ లు ఏర్పాటు చేయాలని అర్.టి.సి.అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రం సమీపంలో పరీక్ష రోజు జీరాక్స్ కేంద్రాలు,సైబర్ కేఫ్ లు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య డాక్టర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జలశాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల, వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు, అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని, రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించ వచ్చని అధికారులతో చర్చించారు. ఇసుక తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రీచ్ ల నుంచి రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని మగనూరు ఎస్సైని ఆదేశించారు. రెవెన్యూ అధికారితో కలిసి ఇసుక రీచ్‌లను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, ఆర్టీవో మేఘా గాంధీ, టీజీఎండిసి అధికారి రంగారెడ్డి,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, జిల్లాకు చెందిన తహసిల్దార్లు, సిఐలు,ఎస్ఐలు, కలెక్టరేట్‌లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన ఆత్మకూర్ కల్లు పంచాయితీ పోలీసులకు ఫిర్యాదు

**ఆత్మకూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కల్లు సొసైటీకి సంబంధించి గత కొన్ని నెలలుగా నడుస్తున్న పంచాయతీ శనివారం ఏకంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడమే కాకుండా ఏకంగా ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని కల్లు కాంపౌండ్‌లో గత కొన్ని రోజులుగా కల్లు దుకాణం నిర్వహిస్తున్న ఒక వర్గానికి చెందిన వారిపై మరో వర్గం వారు శనివారం దాడి చేయడమే కాకుండా కల్లు సీసాలను పగలగొట్టి బీభత్సం సృష్టించడంతో గిరిధర్ గౌడ్ అనే కార్మికుడు తనపై అకారణంగా దాడి చేశారంటూ పట్టణానికి చెందిన చికెన్ వెంకటన్న, కొత్తిమీర వెంకటేష్‌లపై ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరులో మూడు గ్రూపులుగా ఏర్పడి కల్లు దుకాణాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు 15 రోజుల నుండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఒక వర్గం వారే కల్లు దుకాణం నిర్వహిస్తుండగా శనివారం మరో వర్గం వారు కల్లు విక్రయించేందుకు ఏర్పాటు చేసుకున్న తరుణంలో దాడి చేయడం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకే తమ లైసెన్సులు విధానంతో కల్లు విక్రయాలు కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ పేర్కొంటుండగా ఎమ్మెల్యే సూచించిన మేరకు తమకు వాటాలు చెల్లించకపోవడం వల్లనే మరో దుకాణం ఏర్పాటు చేసుకొని కల్లు విక్రయాలు కొనసాగిస్తున్నామని మరో వర్గం గిరిధర్ గౌడ్ శనివారం ఆత్మకూరులో విలేకరులతో మొరపెట్టుకున్నారు ఇదిలా ఉండగా రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుడి ఆదేశాలతోనే ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా అవతలి వర్గం వారు కల్లు దుకాణం నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసుకున్నందునే దాడులు చేయాల్సి వస్తుందని మరో వర్గం వారు విలేకరులతో వాపోయారు.ఏది ఏమైనప్పటికీ ఆత్మకూరు పట్టణంలో కల్లు పంచాయితీ రచ్చకెక్కిన విషయాన్ని పట్టణంలో పలువురు విశేషంగా చర్చించుకోవడం విశేషం.

# మంచి ర్యాంకులు సాధించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** మాక్ టెస్ట్ (నమూనా పరీక్ష) రాస్తున్న విద్యార్థులందరూ మంచి ర్యాంకులు సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. జెపిఎన్‌సిఇ కళాశాలలో మాక్ టెస్ట్ (నమూనా పరీక్ష) సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాక్ టెస్ట్ నిజమైన పరీక్ష యొక్క సరళిని పోలీ ఉంటుందన్నారు. ఫైనల్ పరీక్ష మాదిరిగా మీరు భావించి మాక్ టెస్ట్‌ను రాయాలని ఆయన సూచించారు. మీకు పరీక్ష సమయంలో ఎటువంటి భయాలు లేకుండా ఈ నమూనా పరీక్ష ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. జెపిఎన్‌సిఇ చైర్మన్ రవికుమార్ సహకారంతో ఈ మాక్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. మాక్ టెస్ట్ నిర్వాహణకు సహకరిస్తున్నందుకు కళాశాల చైర్మన్ రవికుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గత కొన్ని నెలలుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించి ప్రభుత్వ బాలికల మరియు బాలుర జూనియర్ కళాశాలల్లో 200 మంది విద్యార్థులకు ఉచితంగా తన సొంత నిధులతో కోచింగ్ ఇవ్వడం జరిగిందని, వాళ్ళంతా ఈ రోజు మాక్ టెస్ట్ రాస్తున్నందుకు తనకు ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఫైనల్ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించి, ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జేపిఎన్‌సిఇ కళాశాలలో సీటు వస్తే బాలికలకు హాస్టల్ వసతి సైతం ఉచితంగా కళాశాల చైర్మన్ రవికుమార్ కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. అందరూ రాబోయే ఎప్సెట్ , నీట్ ఫైనల్ పరీక్ష లో ఉత్తమ ర్యాంకు సాధించి మహబూబ్ నగర్ పేరును నిలబెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి , జేపిఎన్‌సిఇ కళాశాల చైర్మన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, చిత్రంలో జెపిఎన్సి చైర్మన్ రవికుమార్

## గొర్రెపిల్లల మందపై కుక్కల దాడి

**మానవపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** గొర్రెపిల్లల మందపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలు సుమారు 30 గొర్రె పిల్లలు మృతి చెందాయి. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రామ్ నగర్‌లో శనివారం చోటు చేసుకుంది. గొర్రెల యజమాని కురువ కిష్టన్న తెలిపిన వివరాల ప్రకారం శివారు ప్రాంతంలోని గొర్రె పిల్లల మందను ఇనుప రక్షణ కంచెలో ఉంచి మిగతా తన గొర్రెల మందను మేపడానికి వెళ్ళాడు. ఆ సమయంలో కంచెలో ఉన్న గొర్రె పిల్లల మందపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో సుమారు 30 గొర్రెపిల్లలు మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## పొలంలో వ్యక్తి శవం కలకలం..!

**అలంపూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా అలంపూర్ పట్టణ సమీపంలోని ఇమాంపూర్ దగ్గర ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందారని ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. ఘటనా స్థలంలో మృతదేహం దగ్గర లభించిన ఆధారాల మేరకు అతడు మహబూబ్‌నగర్ కు చెందిన రఘుపతిగా గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఇది హత్యానా.. ఆత్మహత్యనా.. లేక సాధారణ మరణమా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## రాజాపూర్‌లో బీఆర్ఎస్ జండావిష్కరణ

**నేటి రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్దాం..**

**పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్**

**రాజాపూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఆదివారం వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ వేడుకలకు రాజాపూర్ మండల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. రజతోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ భారీ ఏర్పాట్లను చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కెసిఆర్ నాయకత్వంలో చర్యలు తీసుకున్నట్టు పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు.

## హైకోర్టులో ఆనంద్ శర్మకు ఊరట

**అలంపూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** జోగులాంబ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ పై దేవాదాయ శాఖ 24వ తేదీన ఇచ్చిన సస్పెండ్ చేయమని ఈవోను ఆదేశించారు. దీంతో 24వ తేదీ ఆలయ ఈవో ఆనంద్ శర్మకు సస్పెండ్ ఆర్డర్‌ను ఇవ్వడం జరిగింది. 25వ తేదీ ఆనంద్ శర్మకు హైకోర్టు స్టే ఇస్తూ ఊరట కల్పించడం జరిగింది. దీంతో హైకోర్టు స్పందించడంతో ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మకు ఊరట లభించింది.

## ఎంపీ డీకే అరుణకు కేంద్రం కొత్త బాధ్యతలు

**జాతీయ మహిళా సాధికారత కమిటీ సభ్యురాలిగా పాలమూరు ఎంపీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** జాతీయ మహిళా సాధికారత కమిటీ సభ్యురాలిగా పాలమూరు ఎంపీ డీకే అరుణను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపవర్ కమిటీ ఆఫ్ విమెన్ సభ్యురాలిగా డీకే అరుణను నియమిస్తూ అధికారక ప్రకటన జారీ చేసింది. పార్లమెంట్ మొత్తం 30 మంది సభ్యులతో ఎంపవర్ కమిటీ అఫ్ విమెన్ ఏర్పాటు చేయగా, కమిటీ ఛైర్మెన్‌గా ఎపి బీజేపీ చీఫ్ పురందేశ్వరి నియామకం కాగా, తెలంగాణ తరపున విమెన్ ఎంపవర్ కమిటీ సభ్యురాలిగా మహబూబ్ నగర్ డీకే అరుణను నియమిస్తూ కేంద్రం ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. అరుణమ్మ సీనియారిటీ సముచిత స్థానం లభించిందని బీజేపీ శ్రేణులు హర్షం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వానికి,ప్రధానిమోడీకి ఎంపీ అరుణ కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో మహిళాసాధికారత సాధనకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈసందర్భంగా మహిళా మోర్చా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## ఇకపై లో ఓల్టేజ్ సమస్య ఉండదు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మెడికల్ కళాశాల వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** లో ఓల్టేజ్ సమస్యలు ఇక ఉండవని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర రూ. 3.29 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యల వలన విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అందుకే వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ నూతనంగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా ఈ యొక్క విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో లో ఓల్టేజ్ సమస్యలు తొలగిపోనున్నాయని ఆయన స్పష్టం చేశారు. అంజన్న ఆశీస్సులు అందరిపై ఉండాలి ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని కారంతాండా గ్రామంలో పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన ధ్వజస్థంభం ప్రతిష్టాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, విద్యుత్ ఎస్ఇ పివి రమేష్, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, రామాంజనేయులు, అంజద్, ఖాజా పాషా, చిన్న, జేసిఆర్, ప్రశాంత్, ప్రవీణ్ కుమార్, అధికారులు డిఇ లక్ష్మణ్ ఎడి మద్దిలేటి, ఎఇ నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.